సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 23 | జూలై | 2024 | పేజీలు : 10




## చెరువులు,కుంటాల పై నిరంతరం నిఘా ఉంచాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ఎలాంటి పరిస్థితులైన యంత్రాంగం సిద్ధంగా ఉండాలి జిల్లా కలెక్టర్



8 లో



# వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి అన్ని ఏర్పాట్లు చేయాలి
- కొట్టుకపోయిన వంతెనెల వద్ద రవాణా కోసం తాత్కాలిక మరమత్తులు చేయాలి
- గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేయాలి
- ఎలాంటి విపత్తునైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
- వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన మంత్రి సీతక్క

ములుగు, సూర్యప్రతినిధి జులై 22 (మేజర్ న్యూస్): జిల్లాలో భారీ వర్షాలు, వరదల కారణంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా వర్షాలు, వరదలు తగ్గే వరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, లోతట్టు గ్రామ ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,స్త్రీ- శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. జిల్లాలో ఎలాంటి విపత్తు ఎదురైనా ఎదుర్కోవడానికి ప్రభుత్వం మిగతా 2లో..



## కంతత్మాకూర్ బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన బైపాస్ రోడ్డును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



2 లో

# ఉధ్యమ రథసారథికి ఆత్మీయ సత్కారం

- -జర్నలిస్ట్ ప్రజాపక్షమై ఉండాలి... -ప్రజాగొంతుకై నిలబడాలి
- -జర్నలిస్టులు ఐక్యతతో ఉండాలి
- -అరవై యేండ్ల చరిత్ర టియూడబ్లుజేయు యూనియన్
- -కష్టమంటే కడుపులో పెట్టుకొని కాచుకుంటది ఐజేయూ
- -జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం కసరత్తు
- -త్వరలోనే అక్రెడిటేషన్ కార్డులు
- -ఇళ్ళు, స్థలాలు,హెల్త్ కార్డుల కై నివేదికలు

ఆత్మీయ సత్కార సమావేశంలో టి యూ ట్యబ్ల్యుజే (ఐజేయు) రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ విరహత్ అలీ

2 లో



# వర్షాలు, వరదలు తగ్గేవరకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి





మొదటి పేజీ తరువాయి..

అన్ని చర్యలు తీసుకుంటుందని, గోదావరి పర్యటక ప్రాంతాల ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ గతంలో జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ లతో కలిసి మంత్రి సీతక్క ములుగు మండలంలోని రాళ్ళవాగు, మెడివాగు, గోవిందరావు పేట మండలంలోని దయ్యాల వాగు, గుండ్ల వాగు, తాడ్వాయి మండ లంలోని, నార్లాపూర్ చింతల క్రాస్ జంపన్న వాగు, వాజేడు మండలంలోని పూసుర్ బిడ్జీ వరద ప్రవాహాన్ని పర్శిలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ప్రాజెక్టునగర్, వెంగ్లాపూర్ గ్రామస్తులను కలసి వరదతొ అప్రమత్త ఉండాలని, అధికారుల సూచనలు పాటించాలని కోరారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కొట్టుకపోయిన బ్రిడ్జిల వద్ద రవాణా వ్యవస్థను కొనసాగించడానికి తాత్కాలిక మరమ్మతులు చేసి పునరుద్ధరించాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. మత్స్యకారులు చేపలు పట్టడానికి చెరువులు సరస్సులోకి వెళ్లకుండా చూడాలని, రోడ్లపై నీటి ప్రవాహం అధికంగా ఉన్న పక్షంలో రవాణా నిలిపివేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. భారీ వర్షాల కారణంగా ఏ గ్రామమైన జలదిగ్బంధంలో ఉండిపోయిన సందర్భం వస్తే ఆ గ్రామ ప్రజలను తక్షణమే సురక్ష ప్రాంతాలకు తరలించడానికి అన్ని శాఖల అధికారులు సిద్ధంగా ఉండాలని, ముఖ్యంగా ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సేవలు వినియోగించుకోవడానికి చొరవ చూపాలని అన్నారు. జిల్లాలోని జలపాతాల వద్ద నీటిలో దిగకుండా కట్టుదిట్టం చేయడమే కాకుండా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఏటూరునాగారం లోని ఐటీడీఏ కార్యాలయంలో కూడా కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఆపద సమయంలో ఆ నెంబర్లకు ఫోన్ చేసి తెలియజేయాలని అన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప బయటకి రాకూడదని లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలను అధికారులు వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆదేశించారు.సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సమస్యల పరిష్కారం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని, వచ్చే వర్షాకాలంలో ఎలాంటి ఆటంకాలు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని, దొడ్ల కొండాయి జంపన్న వాగు పై 9.30 కోట్లతో నూతన వంతెన, ఐదు కోట్ల రూపాయలతో బొగ్గుల వాగు పై నూతన వంతెన నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని ఎన్నికల కోడ్ కారణంగా పనులలో జ్యాప్యం కలిగిందని మంత్రి పేర్కొన్నారు. గతంలో జంపన్నవాగు వరద ఉధృతి పెరగడంతో లో లెవెల్ వంతెన పై వరదనీరు చేయడంతో కొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని త్వరలోనే దీర్ఘకాలికంగా సమస్యలను పరిష్కరించడం కోసం హై లెవెల్ వంతెనకు ప్రతిపాదనలు పంపించామని, వచ్చే జాతర వరకు హై లెవెల్ వంతల నిర్మాణం పూర్తవుతుందని తెలిపారు. సమ్మక్క సారమ్మ దీవెనలతో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నామని, అధికార యంత్రాంగం వంతెనలు ఉన్నచోట ఒక ప్రత్యేక అధికారిని. కేటాయిస్తున్నామని వారి ద్వారా వాగుల ఉధృతి వెంట వెంటనే సమాచారం తెలుసుకునే అవకాశం ఉంటుందని, గుండ్ల వాగు నుంచి జంపన్న వాగు వరద ఉధృతిని అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని, వరద ఉధృతి ప్రవాహం దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందని దానిద్వారా ఎన్ని గ్రామా లకు ఇబ్బందులు ఎదురవుతాయని ముందుగానే తెలుసుకునే అవకాశం ఉంటుందని మంత్రి పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలు పునరావాస కేంద్రాలలో ఉన్నారని తెలిపారు. కొన్ని ప్రాంతాలలో ఇబ్బందులు ఉన్నప్పటికీ వచ్చే వర్షాకాలం నాటికి వాటిని అధిగమిస్తామని, గోదావరి కరకట్ట నిర్మాణం నూతన టెక్నాలజీతో నిర్మిస్తున్నామని త్వరలో మంగపేట మండల సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని, ములుగు జిల్లాకు అనుకూల పరిస్థితులతో పాటు ప్రతికూల పరిస్థితులు ఉన్నాయని, ఒకవైపు జంపన్న వాగు, గోదావరి నది వరద ఉధృతి జిల్లాపై ప్రభావం చూపిస్తుందని, గోదావరి నది వరద పెరగడంతో వరద నీరు జంపన్న వాగులోకి చేరుతుందని , మరోవైపు జంపన్న వాగు వరద ఉధృతి పెరగడంతో లోతట్టు ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉంటుందని, 2022 సంవత్సరంలో గోదావరి నది వరద, 2023 లో జంపన్న వాగు వరదలు వచ్చాయని, గతంలో జరిగిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని అధికారులను అప్రమత్తం చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లాలో గోదావరి నది వరదతో అదే విధంగా జంపన్నవాగు వరద ప్రవాహంతో పరిసర ప్రాంతాలకు సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని, గతంలో జరిగిన సంఘటనలను దృష్టిలో ఉంచుకొని స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఉద్దేశంతో జంపన్న వాగు పరిసర ప్రాంతాలలో ప్రత్యేకంగా ఒక అధికార బృందాన్ని ఏర్పాటు చేశామని, జిల్లా పోలీస్ యంత్రాంగం ఆధ్వర్యంలో రెస్పాన్స్ ఫోర్స్ , ఎన్డిఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి రెండు గంటలకు జంపన్న వాగు వరద ఉధృతి లెవెల్స్ పర్యవేక్షించడం జరుగుతుందని, ప్రజలు కూడా అధికారులకు సహకరించాలని, ఆగస్టు 31 తేదీ అధికార యంత్రాంగం ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. లోతట్టు ప్రాంతాలలో ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించడం, వారికి రెండు మాసాలకు అవసరమయ్యే రేషన్ తో ఇతర సామాగ్రిని పంపించడం జరిగిందని , వైద్య సదుపాయాలు కల్పించడం జరిగిందని , ములుగు జిల్లా వ్యాప్తంగా 170 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఇంజనీరింగ్ అధికారులు,మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# కంఠ త్మకూర్ బ్రిడ్జి వద్ద కొట్టుకుపోయిన బైపాస్ రోడ్డును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



పరకాల రూరల్ జూలై 22 మేజర్ న్యూస్: నడి కూడ మండలం కంఠత్మకూర్ గ్రామ శివారులో నూతన బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతూ రాకపోకలకు అంతరాయం జరగకుండా సదరు కాంట్రాక్టర్ గత కొన్ని నెలల నాణ్యత లోహంతో బైపాస్ రోడ్డు పోయడం జరిగింది. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు బైపాస్ రోడ్డు తెగిపోవడంతో పరకాల నుండి హనుమకొండకు రాకపోకలు బంద్ కావడం జరిగింది. అధికారులు అప్రమత్తమై రాకపోకలు నిలిపివేయగా సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులతో కలిసి కొట్టుకుపోయిన బైపాస్ రోడ్డు ను మరియు నూతన బ్రిడ్జి పనులను పరిశీలించడం జరిగింది. వర్షాలు ముగియగానే వాహనాదారులకు ప్రయాణికులకు రాకపోకలకు ఇబ్బంది కలగకుండా రహదారి ఏర్పాటు చేసేందుకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని నాణ్యతతో బైపాస్ రోడ్డు ఏర్పాటు చేయాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో నారాయణ.నడికుడ తహసిల్దార్ నాగరాజు .ఎంపీడీవో శ్రీనివాస్.ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్ బాబు.డి ఈ గౌస్.ఏఈ గోపి .మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ హేమ నాయక్. తదితరులు పాల్గొన్నారు.



# ఉధ్యమ రథసారథికి ఆత్మీయ సత్కారం

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జూలై 22, మేజర్ న్యూస్ (సూర్య): జర్నలిస్ట్ ప్రజాపక్షమై ఉండాలని టియుడబ్ల్యు జే ఐజేయూ రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ అన్నారు. జర్నలిస్ట్ ఉధ్యమ రథసారథి టియుడబ్ల్యు జే ఐజేయు రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ మొట్ట మొదటి సారిగా మహబూబాబాద్ జిల్లా కు వచ్చారు.రాష్ట్ర అధ్యక్షులు గా నియామకమైన కామ్రేడ్ విరహత్ అలీ మొదటి సారి జిల్లా కు విచ్చేసిన సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ భవనంలో సోమవారం టి యూ డబ్ల్యూ జె (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు సి హెచ్ శ్రీనివాస్ అధ్యక్షతన ఆత్మీయ సత్కార సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విరహత్ అలీ మాట్లాడుతూ జర్నలిస్టు ప్రజాపక్షమై ఉండాలని ఆయన అన్నారు. జర్నలిస్టులంతా ఐక్యతతో ఉండి ప్రజాగొంతుకై నిలబడిన రోజు అనుకోని కష్టమొచ్చిన రోజు ప్రజలే రక్షణ కవచం గా నిలబడుతారని ఆయన అన్నారు.అరవై ఏండ్ల పోరాట చరిత్ర ఉన్న ఏదైనా సంఘం ఉందంటే అది టియు డబ్ల్యు ఐజేయు నేనని ఆయన ఉద్ఘాటించారు.జర్నలిస్టుకు ఏ కష్టమొచ్చినా యూనియన్ కంటికి రెప్పలా కాపాడుకుని కడుపులో పెట్టుకొని చూసుకుంటదని ఆయన భరోసానిచ్చారు. ఏ సంఘానికి అయినా బలం,బలహీనత నాయకులను బట్టే ఉంటుందని ఆయన అన్నారు.నాయకత్వం బాధ్యత గా వ్యవహరిస్తూ భరోసా గా ఉండాలని సూచించారు.జర్నలిస్టులకు సామాజిక సేవా దృక్పథంతో ముందుకు సాగాలని ఆయన అన్నారు.జర్నలిస్టుల సంక్షేమం కై ప్రభుత్వం కసరత్తు మొదలు పెట్టిందని ఆయన అన్నారు. త్వరలోనే అక్రెడిటేషన్ కార్డులతో పాటు సంక్షేమ ఫలా లు , ఇంటి స్థలాలు, హెల్త్ కార్డులపై అర్హుల జాబితా నుఆయా జిల్లాల బాధ్యులు సిద్ధంచేసి, నివేదిక పంపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డగోడ రాజేష్, జాతీయ కార్యవర్గ సభ్యులు దూలం శ్రీనివాస్,అశోక్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి,జిల్లాప్రధాన కార్యదర్శి గాడిపల్లి శ్రీహరి,వివిధ మండలాల యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# గీసుగొండలో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

## పలు కుటుంబాలకు పరామర్శ

గీసుగొండ జులై 22 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని కోనాయిమాకుల,ఆరేపల్లి గ్రామాలలో సోమవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా కోనాయిమాకుల,ఆరెపల్లి గ్రామాలలో ఇటీవలే మృతిచెందిన కాంధారి సౌమ్య,సుధారాణి,శెట్టిపెల్లి రాజేశ్వర్ రావు,హరినాథ్ కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి





మృతుల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారి మృతికి గల కారణాలను కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న గీసుగొండ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నాయకులు కోట ప్రమోద్ ను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ జడ్పీటీసీ పోలీస్ ధర్మారావ్,మాజీ సర్పంచ్ లు జయపాల్ రెడ్డి, బోడకుంట్ల ప్రకాష్,నాయకులు గోలి రాజయ్య,ముంత రాజయ్య,కట్టయ్య,జహిరుద్దీన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వర్షందాటికి నేలమట్టమైన ఇల్లు



గీసుగొండ జులై 22 మేజర్ న్యూస్ (సూర్య): గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు చోట్ల శిథిలావస్తులో ఉన్న ఇల్లు కూలిపోతున్నాయి.తాజాగా మండలంలోని ఊకల్ హవేలి గ్రామంలో శ్రీరాముల మల్లికాంబ ఇల్లు వర్షానికి నేలమట్టం అయ్యింది. సమయానికి ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది.ఇంట్లో వారి కుమారుడు శ్రీరాముల దుర్గయ్య, ఇద్దరు పిల్లలు నివాసం ఉంటున్నారు.ఈ సందర్భంగా బాధితుడు మాట్లాడుతూ గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి ఇల్లు కులిపోయిందని, ఇంటి వస్తువులు , వంట సామానులు గోడ శిథిలాల కింద పడి ధ్వంసం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయాన్ని పంచాయతీ కార్యదర్శి శ్రీధర్,సంబంధిత మండల అధికారులకు తెలిపినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వం తమను ఆదుకోవాలని బాధికుటుంబం వేడుకుంది

## అంగన్వాడి సెంటర్లలో పోషక నిల్వాలపై ఆకస్మిక తనిఖీ: ఏసిడిపిఓ ఇందిరమ్మ



నెల్లికుదురు జూలై 22 మేజర్ న్యూస్(సూర్య): అంగన్వాడి సెంటర్లలో చిన్నారులకు అందించే పోషక ఆహారాలునాణ్యతగా ఉండేలా చూసుకోవాలని ఏసిడిపిఓ అన్నారు.సోమవారం మండల కేంద్రంలోని అంగన్వాడి 3 సెంటర్ లోని పోషకాహారాలపై ఏ సి డి పి ఓఇందిరమ్మ ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఆమె మాట్లాడుతూ చిన్నారులకు బాలింతలకు గర్భిణీలకు అందించే గుడ్లు,కందిపప్పు,బాలామృతం,సన్న బియ్యం ఆహార పదార్థాలునాణ్యతగా ఉన్నాయా లేదా అని పరిశీలించామని అన్నారు.ప్రభుత్వం అందించేపోషక విలువలతో కూడిన ఆహారాన్ని, సౌకర్యాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని అంగన్వాడి సెంటర్లలో పిల్లలను చేర్చాలనిఅన్నారు.చిన్నారులకుఆటపాటలతో అంగన్వాడీలలో విద్యఅలవాటు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లుమల్లీశ్వరి,నాగమణి,అంగన్వాడి టీచర్ మద్ది విజయతదితరులు ఉన్నారు.

## మొక్కలను నాటి సంరక్షించడం ముఖ్యం

### రాజశేఖర్‌ను అభినందించిన ఎమ్మెల్యే దొంతి



నర్సంపేట జూలై 22 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని స్థానిక జెడ్పీ హెచ్ఎస్ బాయ్స్ హైస్కూల్ లో ఏఎస్ఆర్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యం లో 2019 సం.లో నాటిన టేకు మొక్కలు నేడు పెరిగిన చెట్లను చూసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సంస్థ నిర్వాహకులు ఏర్రబోయిన రాజశేఖర్ ను అభినందించారు.అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడుతూ నాటిన మొక్కలను సంరక్షించడం అభినందనీయమని, మొక్కలు నాటడమే కాదు, సంరక్షించడం₹ ₹ముఖ్యమని అన్నారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్ పర్సన్ గుంటి రజినికిషన్, కమీషనర్ శ్రీనివాస్ ,మార్కెట్ కమిటీ ఛైర్మన్ పాలయి శ్రీనివాస్,పీసీసీ మెంబర్ పెండెం రామనంద్ ,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి తక్కెళ్ళపెల్లి రవీందర్ ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన ఇళ్ళ గోడలు



చెన్నారావుపేట జూలై 22 (సూర్య మెజర్ న్యూస్): గత రెండు రోజులుగా కురిసిన వర్షానికి ఇల్లగోడలు నాని కూలిపోయాయి. చెన్నారావుపేట గ్రామ శివారు ఈర్య తండాకు చెందిన ధరంసోతు యాక, గుగులోతు లాలులకు చెందిన పెంకుటిల్లు గోడలు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు నాని కూలిపోయాయి. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని బాధితులు కోరారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి గొడిశాల వికాస్ గౌడ్ గ్రామపంచాయతీ నుండి బాధితులకు నోటీసులు అందించారు. వర్షాల నేపథ్యంలో ఇల్లు ఖాళీ చేసి ప్రాథమిక పాఠశాలలో నివాసం ఉండాలని నోటీసులు అందించినట్లు తెలిపారు.

## కస్తూర్బాలో ఘనంగా దాశరథి జయంతి వేడుకలు

### నివాళులర్పించిన స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి



చెన్నారావుపేట జూలై 22 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం దాశరథి కృష్ణమాచార్యులు 99వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మెట్టుపల్లి జ్యోతి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం దాశరథి గురించి సందేశాన్ని ఇచ్చారు.10వ తరగతి నుండి అనూష అనే విద్యార్థిని దాశరథి పై ఉపన్యాసం, సింధూజ కవిత, సౌమ్య పద్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునిలు తేజస్విని, షాహీన, రజిని, రజిత, పల్లవి, రాజ్యలక్ష్మి, దేవిక, ఉమ, సుజాత, రజిత, స్వప్న, విద్యార్థినులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కుటుంబానికి అండగా ఉండడమే ఎన్‌జిఎఫ్ లక్ష్యం

### మృతి చెందిన కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

### ఎన్ జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిర్ర యాకాంతం గౌడ్

నెల్లికుదురు జులై 22 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో మృతి చెందిన కుటుంబానికి అండగా ఉండటమే ఎన్ జి ఎఫ్ లక్ష్యం అని ఎన్ జి ఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులుచిర్ర యాకాంతం గౌడ్ ప్రధాన కార్యదర్శి తాళ్ల మహిపాల్ రెడ్డిలు అన్నారు.సోమవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతి చెందిన చింతకుంట్ల మల్లమ్మ కుటుంబాన్ని సందర్శించి కుటుంబన్నిఓదార్చి కుటుంబసభ్యులకు 50 కేజీల బియ్యాన్నిఅందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణ కొత్తపెల్లి గ్రామంలో చింతకుంట్ల మల్లమ్మ మృతి చెందడం ఎంతో బాధాకరమని, ఆమె గ్రామంలో అందరితో మంచిగా కలియ తిరిగి కొన్ని విషయాలపై చర్చించి వారి సంఘంలో ఎంతో మందిని బలోపేతం చేసి ఆదర్శంగా నిలిచిన వ్యక్తి అని అన్నారు.అలాంటి వ్యక్తి మృతి చెందడంగ్రామంలోతీరనిలోటు అని తెలిపారు.మృతి చెందిన కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపి 50 కేజీల బియ్యాన్ని అందించామని అన్నారు.ఈ కార్యక్రమంలోసంస్థ సభ్యులు బొల్లు అశోక్, తాళ్ళ ప్రభాకర్ రెడ్డి, పెరుమాండ్ల సుమన్, షేక్ అజీమ్, చిర్ర వెంకన్న,




రాపాక నవీన్, ఎడెల్లి రమేష్, అక్కెర శ్రీనివాసాచారి, గ్రామస్థులు బొల్లు మురళి, చింతకుంట్ల యాకయ్య, జెల్ల సోమయ్య, చింతకుంట్ల ఉపేందర్,చింతకుంట్ల మహేష్, బెజ్జం రవి, ఏర్పుల రాములు ఆశోద బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

# పంట రుణాల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



వర్ధన్నపేట జూలై 22(మేజర్ న్యూస్ సూర్య): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ లో భాగంగా పాక్స్ వర్ధన్నపేట, రాయపర్తి మరియు కొలన్ పల్లి సొసైటీ పరిదిలోని రుణ మాఫీ అయిన పలు గ్రామాల 44 మంది రైతులకు 34 లక్షల 20 వేల రూపాయల కొత్త పంట రుణాలకు అందజేసిన వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు మరియు తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలో రైతులు ఎదుర్కొం టున్న ఆర్థికస్థితిని దృష్టిలో



పెట్టుకొని వ్యవసాయ కార్యకలాపాలకు స్థిరంగా ఉండే విధాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతుల కోసం ఋణ మాఫీ అమలుకు శ్రీకారం చుట్టిందని అన్నారు.రుణ మాఫీ ద్వారా రైతులకు చేరినటువంటి డబ్బులను త్వరగతిన రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రుణ మాఫీ కాని రైతుల ఎవరైతే ఉన్నారో ఆందోళన చెందాల్సిన అవసరం లేదు,కొన్ని చిన్న సమస్యల వల్ల ఆలస్యం జరుగుతుంది అంతేకానీ వేరే కారణాలు ఏమి వుండవు.రుణ మాఫీ కానీ రైతులు నేరుగా వ్యవసాయ అధికారుల దగ్గరికి వెళ్తే సమస్యను వెంటనే పరిష్కరించి రుణ మాఫీ అయ్యే విధంగా అధికారులు చర్యలు చేపడతారు.ఎటువంటి ఇబ్బం దులు లేకుండా బ్యాంక్ సిబ్బంది



రైతులకు సహకరించాలని అన్నారు..ఈ రుణ మాఫీ ప్రక్రియ పూర్తి స్థాయిలో రైతులకు చేరేలా అధికారులు ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాలని సూచించారు...ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అరుణ,పాక్స్ చైర్మన్లు రాజేష్ ఖన్నా,రామచంద్ర రెడ్డి,వెంకట్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు దేవేందర్ రావు,పాక్స్ డైరెక్టర్లు,బ్యాంక్ మేనేజర్ సమత,రైతులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు రైతు బీమా కంపల్సరీ

## అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత



అయినవోలు మేజర్ న్యూస్ సూర్య జూలై (22 )హన్మకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ఉన్న గ్రామాల రైతులు జూన్ 28 వరకు కొత్తగా పట్టదారు పాస్ పుస్తకం వచ్చిన రైతులు రైతు బీమా చేసుకోగలరని అదేవిధంగా ఇప్పటివరకు ఎవరైనా ఇంకా రైతు బీమా చేసుకొని రైతులు కూడా ఆగస్టు 5 తారీకు లోపు చేసుకోవాలని అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత అన్నారు రైతు బీమాకు వయస్సు 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయసు ఉండాలి 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు బీమాకు అర్హులు గతంలో బీమా చేసుకున్న రైతులు బీమా లో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే చివరి తేదీ జూలై 30 వరకు చేసుకోవాలని రైతు బీమా కు కావలసిన పత్రాలు రైతు పట్టాదారు పాస్ పుస్తకం రైతు ఆధార్ కార్డు నామిని ఆధార్ కార్డు దరఖాస్తు ఫారం ను ఆయా గ్రామాల అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్లను కలిసి దరఖాస్తులను సమర్పించాలని అన్నారు, అయినవోలు మండల అగ్రికల్చర్ ఆఫీసర్ అడప కవిత సెల్ నెంబర్ 7288878488 ,నందనం కక్కిరాలపల్లి అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ విశ్వభాను సెల్ నెంబర్ 9989684991, కొండపర్తి వనమాల కనపర్తి అసిస్టెంట్ అగ్రికల్చర్ అఫ్రీన్ ఆఫీసర్ నెంబర్ 8008595569, వెంకటాపురం గర్మిళ్లపల్లి అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ సిహెచ్ అనూష సెల్ నెంబర్ 95500 43751, అయినవోలు సింగారం అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ హీన కౌసర్ సెల్ నెంబర్ 79895 68238, పంతిని పున్నేలు అసిస్టెంట్ అగ్రికల్చర్ ఆఫీసర్ సువర్ణ సెల్ నెంబర్ 81063 47315 ఈ నెంబర్లకు సంప్రదించి మీయొక్క రైతు చేయవలసిందిగా పత్రికాముఖంగా అగ్రికల్చర్ ఆఫీసర్ కవిత అన్నారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల బదిలీ

చెన్నారావుపేట జూలై 22 (సూర్య మేజర్ న్యూస్): జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (గ్రేడ్ -4) బదిలీ అయినట్లు చెన్నారావుపేట ఎంపీడీవో గడ్డం దయాకర్, మండల పంచాయతీ అధికారి అంబటి శ్రీధర్ రాజులు సోమవారం తెలిపారు. కోనాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజు పాపయ్యపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, 16 చింతల తండ పంచాయతీ కార్యదర్శి రాజ్ కుమార్ జీడిగడ్డ తండ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా, జల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి మహేష్ పుల్లయ్యబోడు తండ పంచాయతీ కార్యదర్శిగా, పుల్లయ్యబోడు తండ పంచాయతీ కార్యదర్శి శ్రావణ్ కుమార్ నెక్కొండ మండలం దేవుని తండ పంచాయతీ కార్యదర్శిగా, బాపునగర్ పంచాయతీ కార్యదర్శి మాలతి ఖానాపురం మండలం రాగంపేట పంచాయతీ కార్యదర్శిగా, సూర్యాపేట తండ పంచాయతీ కార్యదర్శి భరత్ కుమార్ ఖానాపురం మండలం చిలుకమ్మ తండ పంచాయతీ కార్యదర్శిగా, చెరువు కొమ్ము తండ పంచాయతీ కార్యదర్శి సాంబరాజు నెక్కొండ మండలం పిట్టకాలబోడు తండ పంచాయతీ కార్యదర్శిగా బదిలీ అయినట్లు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారని వారు పేర్కొన్నారు.

# ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడాలి

### పట్టణంలో లక్ష 8 వేల మొక్కలు నాటడనే లక్ష్యం

### వనమహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట జూలై 22 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో మున్సిపాలిటీ అధికారులు ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కను కంటికి రెప్పలా కాపాడాలని, ప్రజలు అధికారులు ఈ కార్యక్రమంలో పూర్తి





స్థాయిలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం హైస్కూల్ ను పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు తాగునీటి కొరకు ప్యూరిఫైడ్ మిషన్ తో పాటు బోరు మోటారు తక్షణమే సాంక్షన్ చేయిస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థిని విద్యార్థులు శ్రద్ధగా విద్యను అభ్యసించి నర్సంపేటకు, జిల్లాకు పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని, కమిషనర్ శ్రీనివాస్, ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు, పాఠశాల ఎంఈఓ ఉపాధ్యాయులు, అధికారులు,మహిళా సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీ కులగణన చేసి, బీసీలకు రిజర్వేషన్ పెంచాలి

### బిజెపి బీసీ మోర్చా మండల అధ్యక్షులు, మామిడి యాకయ్య

కొత్త గూడ, జులై,22 (మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి లో జరిగిన బహిరంగ సభలో పీసీసీ అధ్యక్షులు హోదాలో ఇచ్చిన హామీ ప్రకారం బీసీ కులగణన చేసి, బీసీ ల రిజర్వేషన్ పెంచాలని బీజేపీ కొత్తగూడ మండల మండల కమిటీ ఆధ్వర్యంలో కొత్తగూడ తహసీల్దార్ రామాదేవికి వినతి పత్రం అందజేశారు. బీజేపీ బీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిడి.యాకయ్య అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా బీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు గంగాపురం. బిక్షపతి, బీసీ మోర్చా మండల అధ్యక్షులు మామిడి. యాకయ్య మాట్లాడుతు కామారెడ్డి లో జరిగిన ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన హామీ ప్రకారం బీసీ డిక్లరేషన్ అమలు చెయ్యాలని, బీసీ లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఎలాంటి పుచికత్తు లేకుండా వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.బీసీ కులగణన చేసిన తరువాత మాత్రమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ మండల అధ్యక్షులు యాదగిరి.మురళి,బీజేపీ ములుగు అసెంబ్లీ కో కన్వీనర్ బోడ.నవీన్ నాయక్,బీజేపీ మండల కోశాధికారి తుపాకుల. పరుశురాం,బీజేపీ



మండల ఉపాధ్యక్షుడు వజ్జ. రవి,బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టె. శ్రీను, బీజేపీ కొత్తగూడ బూత్ అధ్యక్షులు పిన్నింటి. రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలను పరామర్శించిన మంత్రి సీతక్క



ఏటూరు నాగారం జులై 22. మేజర్ న్యూస్ సూర్య: సోమవారం ఏటూరు నాగారం మండలం కేంద్రం లోని సామాజిక వైద్య శాలను రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తో కలిసి సందర్శించి భారీ వర్షాలు, వరదల సందర్భంగా వాజేడు, వెంకటాపురం, కన్నాయి గూడెం మండలాల్లో నుండి ముందస్తుగా తరలించిన గర్భిణి స్త్రీలను ఐసీయు ఇంటెన్సివ్ కేర్ యూనిట్ లో అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అధికారుల సూచనల మేరకు ముందస్తు గా ఆసుపత్రి కి రావడం అభినందన మని మీకు తెలిసినవారు ఇంకెవరైనా ఉన్నట్టయితే వారికి కూడా సమాచారం అందించాలని, మంచి ఆరోగ్యంతో పండంటి బిడ్డలను జన్మించే వరకు ఇక్కడే ఉండాలని మంత్రి అన్నారు.ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీ లకు బ్రెడ్ ప్యాకెట్లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## మత్తు పదార్థాలు రవాణా చేస్తే కఠిన చర్యలు



కన్నాయిగూడెం, జులై22(మేజర్ న్యూస్ సూర్య): నిషేధిత మత్తు పదార్ధాలు రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని కన్నాయిగూడెం సబ్ ఇన్స్పెక్టర్ ఇనుగాల వెంకటేష్ అన్నారు. సోమవారం రోజున తెలంగాణ, చతిత్స్ ఘడ్ సరిహద్దు ప్రాంతం అయినటువంటి కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల మూల మలుపు వద్ద వాహన తనిఖీల్లో భాగంగా స్నిపర్ డాగ్ తో తనిఖీలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ ను పూర్తి స్థాయిలో నిర్మూలించాలన్న జిల్లా పోలీస్ అధికారుల ఆదేశాల మేరకు తనిఖీలు ముమ్మరం చేశారు. వాహనదారులు ధ్రువపత్రాలు కల్గి ఉండాలని, మైనర్లకు వాహనాలు ఇచ్చిన యెడల కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సివిల్, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు

# పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో విద్యార్థులకు సన్మానం

**పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపిన**

**విద్యార్థులకు చేయూతనిచ్చిన**

**రిటైర్డ్ ఉపాధ్యాయురాలు పానుగంటి వరలక్ష్మి**

**అభినందించిన ఎస్ఐ తాజుద్దీన్, డాక్టర్ వరప్రసాద్**



ఏటూరు నాగారం. జులై 22. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సోమవారం రోజున జిల్లా పరిషత్ హై స్కూల్ లో 1986-87,91-92 పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రిటైర్డ్ ఉపాధ్యాయురాలు పానుగంటి వరలక్ష్మి సహకారంతో అభినందన సభ ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి సమాధ్యక్షులుగా జిల్లా పరిషత్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వాసం సాంబశివరావు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఏటూరు నాగారం సబ్ ఇన్స్పెక్టర్ ఎస్కే తాజుద్దీన్ విశిష్ట అతిథిగా. డాక్టర్ బండ్ల వరప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తాజుద్దీన్ మాట్లాడుతూ చదువుతోనే జీవితానికి ఒక గుర్తింపు వస్తుందని జిల్లా పరిషత్ హైస్కూల్లో రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించడం అభినందించమని కొనియాడారు. విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ బండ్ల వరప్రసాద్ మాట్లాడుతూ కాంపిటీషన్ ఎగ్జామ్స్ కి పిల్లల ప్రతిభ ఎంతో అవసరమని అందుకోసం అవసరం అయితే పుస్తకాలు కూడా కొనిస్తానని మాట ఇచ్చారు పూర్వ విద్యార్థుల తరపునుంచి పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి జిల్లా పరిషత్ హై స్కూల్లో మొట్టమొదటి మహిళా టీచర్ పానుగంటి వరలక్ష్మి ఉపాధ్యారాలని, 24 సంవత్సరాల పాటు ఇదే పాఠశాలలో ఉపాధ్యాయురాలు గా పని చేశారని, బదిలీపై వెళ్లిన తర్వాత శాయంపేట లో 2005లో ఉద్యోగ విరమణ పొందిందని టీచర్ కు పిల్లలు లేరని తన దగ్గర నేర్చుకున్న విద్యార్థులే తమ పిల్లలుగా భావించి ఈ పాఠశాల లోపల ప్రగతి సాధిస్తున్న విద్యార్థులకు క్యాష్ అవార్డు ఇవ్వాలని ఆలోచన రావడం శుభపరిణామని అన్నారు. మొదటి ర్యాంక్స్ సాధించిన ఎస్ బిందు సాయి లత 6000 రెండవ ర్యాంక్స్ సాధించిన పెండ్యాల చైత్ర 5000 మూడో స్థానం సాధించిన శరణ్య మౌళి, తేజశ్రీ 4000 చొప్పున 19000 అందజేయడం జరిగింది 24-25 విద్యా సంవత్సరంలో కూడా నగదు బహుమతి మొదటి మూడు స్థానాల సాధించిన విద్యార్థులతో పాటు 9.0 సాధించిన విద్యార్థుల విద్యార్థికి కూడా ఒక్కరికి వరలక్ష్మి మేడం ఆధ్వర్యంలో 1000 నగదు చేయడం జరుగుతుందని ప్రతి విద్యార్థి మంచి ప్రగతి సాధించి తల్లిదండ్రులకి ఉపాధ్యాయులని గౌరవించాలని పెండ్యాల ప్రభాకర్ అన్నారు. ప్రగతి సాధించిన విద్యార్థి మరియు తల్లిదండ్రులకు పూర్వ విద్యార్థి అయిన సాయిని మహేష్ శాలువతో సత్కరించారు ముఖ్య అతిథుల చేతులమీదుగా నగదు బహుమతి నీ అందజేసి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు అన్నవరం వెంకటేశ్వర్లు, మూతి రమేష్, మోడం చందు, పెండ్యాల సతీష్, ఆకుల శ్రీను, వెలకుర్తి శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఇంచార్జ్ హెడ్మాస్టర్ రాజన్న, సారయ్య, పొడెం సమ్మయ్య, నాగరాజు, రాములు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.









# లోతట్టు ప్రాంతాలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి



### రాజకీయాలకతీతంగా పట్టణ అభివృద్ధికి కృషి చేద్దాం

### మంచినీటి సరఫరా కు 12 కోట్ల మంజూరు

### ఖాళీ స్థలాల్లో నూతన భవనాలు నిర్మించి మున్సిపాలిటీ ఆదాయం పెంచాలి

### మున్సిపల్ సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట జూలై 22 మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట మున్సిపాలిటీ సాధారణ సమావేశానికి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి హాజరై కౌన్సిల్ సమావేశంలో కౌన్సిల్ సభ్యుల తెలియజేసిన విషయాలను స్వీకరించడం జరిగింది అనంతరం దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలం కారణంగా పట్టణంలోని లోతట్టు ప్రాంతాలను,కాలనీలను, మురికి వాడలల్లో అధికారులు ఎప్పటికప్పుడు పర్యటించి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నీటి నిల్వాలు ఉండకుండా చర్యలు చేపట్టాలని,రాజకీయాలకతీతంగా చైర్మన్ , కౌన్సిరర్లు, అధికారులు పట్టణ అభివృద్ధికి కృషి చేద్దామని స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ సాధారణ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో 365 రోజులు ప్రజలకు మంచినీటిని అందించడమే నా సంకల్పమని, పట్టణ అభివృద్ధికి 40 కోట్ల రూపాయలతో ప్రతి డివిజన్లో కోటి 50 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు టెండర్ పూర్తయిందని తెలియజేశారు. సభ్యులు ఏవైనా ఇబ్బందులు ఉంటే కమిషనర్, చైర్ పర్సన్ ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని, మున్సిపాలిటీలో నిధులు లేకపోయినా నా సొంత నిధులతో అభివృద్ధికి సహకరిస్తానని,మరిన్ని నిధులతో పట్టణాభివృద్ధి జరగాలని ,అండర్ డ్రైనేజీ సిస్టం ను ఏర్పాటు చేసే సంకల్పంతో కృషి చేస్తున్నానని అన్నారు. పట్టణంలో అదనపు కాంప్లెక్స్ ల నిర్మాణం చేసి మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి మహిళా సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని, అందుకు ప్రభుత్వం పూర్తి సహకారం 23% సబ్సిడీ ఇస్తుందని అన్నారు.ఈ సమావేశంలో చైర్ పర్సన్ గుంటి రజిని, కమిషనర్ శ్రీనివాస్,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ ,కౌన్సిలర్లు, ఇంజనీరింగ్ అధికారులు, మున్సిపాలిటీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు చర్యలు చేపట్టాలి

### తహసిల్దార్ కోడి చింతల రాజు

### విష జ్వరాలపై అవగాహన కల్పించినమండల స్పెషల్ ఆఫీసర్ మిరీయన్న



నెల్లికుదురుజూలై 22 మేజర్ న్యూస్(సూర్య): సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు అధికారులు చేపట్టాలనితహసిల్దార్ కొడిచింతల రాజుఅన్నారు.సోమవారంప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోడిస్టిక్ పిఓపి నాగేశ్వరరావు,మెడికల్ ఆఫీసర్ ప్రియాంక,మండల స్పెషల్ ఆఫీసర్ మరియన్నఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన తహసీల్దార్ రాజు మాట్లాడుతూవర్షాకాలంలో వచ్చే డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ జ్వరాలు ప్రబలకుండాఅధికారులు జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు.ప్రతి గ్రామంలోనూ ప్రజలకు అర్థమయ్యే రీతిలోఅవగాహన కల్పించాలని సూచించారు.పరిసర ప్రాంతాలలో మురుగునీరు లేకుండా,నీరు నిల్వ ఉండే ప్రాంతాలలోనీరు నిల్వ ఉండకుండా చూడాలనిఅన్నారు.వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు,హెచ్ ఈ ఓవెంకటేశ్వర్లు,గోపు రవి,సూపర్వైజర్లు,అంగన్వాడి సూపర్వైజర్లు,పిడిఎంఓలు,ఎమ్మెల్ హెచ్ పి లు,ఏఎన్ఎంలు,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# మా కాలనీకి రోడ్డు పోసేవారెరు

### అధికారులు పట్టించుకోవాలని వేడుకోలు

### అశోక్ నగర్ ఇందిరా కాలనీ 9వార్డ్ ప్రజలు



ఖానాపూరం జులై 22,మేజర్ సూర్య న్యూస్: ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ ఇందిరా కాలనీ లో 9 వార్డ్లో రోడ్డు మీద నడవలేని పరిస్థితి. పిల్లలు బడి కి పోయే సమయంలో బట్టల మీద బురద పడి బట్టలు పాడియిపోతున్నాయి ఈ రోడ్డు వెంట నడవాలంటే నా నా ఇంబ్బందులు పడుతున్నారు.అలాగే ముసలోళ్ళు ఐతే ఇప్పటికే బురదలో రెండు మూడు సార్లు పడ్డారు. ముసలోళ్ళు నడుచు ఇంబ్బంది గా ఉందంటే బురద లో అసలు కాళ్లు దిగబడి కింద పడుతున్నారు. ఈ రోడ్డు చుస్తే పొలం నాటు వేయడానికి సిద్ధంగా ఉన్నంటూ ఉంది. గ్రామంలో ఇప్పటికే కొన్ని కాలనీ లో మట్టి పోశారు. కాని మా కాలనీ కి పోయలేదు అని కాలనీ వాసులు తెలిపారు. ఇప్పటికైనా సంబందించిన అధికారులు మండల అధికారులు స్పందించి మా కాలనీలో రోడ్డువేపియాలని తెలిపారు.ఈ కార్యక్రమం అనిల్, సతీష్, దుర్గాప్రసాద్,పెంటయ్య,జయమ్మ,సోమయ్య, తదితరులు కాలనీ వాసులు పాల్గొన్నారు.



# ఆగష్టు 14 వరకే రైతు భీమా పాలసీ

### రైతులు అవకాశం సద్వినియోగం చేసుకోవాలి



ఖానాపూరం జులై 22, మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూరం మండలలోని రైతు భీమా చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా ( రైతు మరణిస్తే వచ్చే 5 లక్షల భీమా ) చేసుకోవడానికి అవకాశం ఉన్నది. కావున రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.నియమ నిబంధనలు ధరణి పోర్టల్ లో జూన్ 28,2024 వ తేదీ లోపు పట్టా చేసుకున్న రైతులు మరియు కొత్తగా ఆర్ఓఎఫ్ఆర్ పట్టా అయిన రైతులు, ఈ పథకానికి అర్హులు రైతులు 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. పట్టాదారులు జన్మించిన తేదీ ఆగస్టు 14 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్య ఉండాలి.వయస్సు పక్కాగా ఆధార్ కార్డ్ ప్రకారమే తీసుకుంటారు. అందులో ఎలా ఉంటే అదే ప్రామాణికం. ఎన్ని చోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలో మాత్రమే భీమాకు అవకాశం ఉంటుంది.రైతే స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ సంబందించిన ఏఈవో కి అందజేయాలి.1. పట్టాదారు పాసుపుస్తకం 2. నామినేషన్ ఫామ్ లేదా దరఖాస్తు ఫారం 3. పట్టాదారు ఆధార్ కార్డు 4. నామిని ఆధార్ కార్డు ఇప్పుడు మీరు భీమా చేసుకోకపోతే ఇంకో సంవత్సరం వరకు భీమా చేసుకోవడానికి అవకాశం ఉండదు అని .వ్యవసాయ అధికారి బొగ శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ముప్పనపల్లి సహాయానిధి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం



కన్నాయిగూడెం, జులై 22(మేజర్ న్యూస్ సూర్య ): అన్ని దానాల్లోకెల్లా రక్తం దానం గొప్పదని కన్నాయిగూడెం ఎస్ఐ ఇనుగాల వెంకటేష్ అన్నారు. సోమవారం రోజున ముప్పనపల్లి సహాయనిధి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని స్వయంగా రక్తదాత అయ్యారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ముప్పనపల్లి సహాయనిధి ఆధ్వర్యంలో అనేక పేద కుటుంబాలను ఆదుకోవడమే కాకుండా తలసేమియా బాధితుల కోసం ఇలాంటి రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని,ఏజెన్సీ ప్రాంతం అయినటువంటి కన్నాయిగూడెంలో సుమారు 40మంది రక్తదాన కార్యక్రమంలో పాల్గొని రక్తదాతలు కావడం చాలా గొప్ప విషయమన్నారు. ఆరోగ్యంగా ఉన్న యువతి యువకులు స్వచ్ఛందంగా ప్రతి 3నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని యువతకు ఎస్ఐ పిలుపునిచ్చారు. అనంతరం ముప్పనపల్లి సహాయనిధి ఆధ్వర్యంలో ఎస్ఐ వెంకటేష్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ముప్పనపల్లి సహాయనిధి ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిస్వార్థంగా ముందుండి నడిపిస్తున్న అబ్బు సతీష్ ను కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జి జాడి రాంబాబు ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జనగాం సమ్మక్క, మాజీ సర్పంచ్ చీదరి మౌనిక సుమన్, సహాయనిధి సభ్యులు అబ్బు సతీష్, తిప్పనపల్లి విజయ్, కిరణ్, ప్రవీణ్, రాజు, నాగరాజు, వంగరి రాజశేఖర్ సునార్కని మోహన్, పూజారి కిషోర్, శ్రీధర్, ప్రశాంత్ మరియు కన్నాయిగూడెం పాత్రికేయులు నాగరాజు, శాయాక్, రాజు, మల్లేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## కల్వల జడ్పీ హైస్కూల్‌లో ఘనంగా జాతీయ పై డే దినోత్సవం

### శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని సందర్శించిన ఏఎంఓ ఆజాద్ చంద్రశేఖర్



కేసముద్రం ,జూలై 22, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం కల్వల జడ్పీ హైస్కూల్ లో సోమవారం పై డే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులచే పై ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు. అదేవిధంగా పాఠశాలలో నిర్వహించిన శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు బండారు నరేందర్ పై యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ,ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో గణితం పట్ల ఆసక్తి నెలకొంటుందని పేర్కొన్నారు.గణితంలో అత్యంత ప్రాముఖ్యమైనది పై గణపరిమాణం,వృత్త వైశాల్యం కనుక్కోవడం, పై యొక్క ప్రాముఖ్యత అని తెలియజేశారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ ఆజాద్ చంద్రశేఖర్ శిక్షా సప్తాహ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తయారుచేసిన టీ ఎల్ ఎం మెటీరియల్ ను పరిశీలించి తగు సూచనలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆర్. ఏకాంబరం,టి.సదానందం, ఎం.యాకాంబరం, సత్యనారాయణ, నాగేందర్, బాలశౌ రెడ్డి, రాజేంద్ర చారి,ఆర్. బిక్షపతి,పి.డి కొప్పుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా దాశరథి జయంతి వేడుకలు

కేసముద్రం, జూలై 22, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం విలేజ్ లోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో సోమవారం దాశరథి కృష్ణమాచార్యుల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా 'అగ్ని ధారలు' 'రుద్రవీణలు' లాంటి రచనలు చేసి ప్రజలకు ప్రేరణ కల్పించారన్నారు. నా తెలంగాణ కోటి రతనాల వీణ అని గర్వంగా ప్రకటించాడన్నారు.19వ, ఏటనే జైలుకెళ్లిన గొప్ప ఉద్యమకారుడు అన్నారు. దాశరథి కవిగానే కాకుండా ఉపాధ్యాయుడిగా, పంచాయతీ ఇన్స్ పెక్టర్ గా, ఆకాశవాణి ప్రయోక్తగా ఉద్యోగాలు చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## వైద్య సేవలో మానవత్వానికి సన్మానం

### ప్రభుత్వ వైద్యులకు మంత్రి సీతక్క సన్మానం

ములుగు, సూర్యప్రతినిధి జిల్లా 22 (మేజర్ న్యూస్): అత్యంత సాహసోపేతంగా వాగులు కొండలు దాటుతూ పెనుగోలులో వైద్య శిబిరం నిర్వహించి అందరి మన్నన లను అందుకుంటున్న జిల్లా వైద్య శాఖ అధికారి అల్లం అప్పయ్య బృందాన్ని సోమవారం సీతక్క సన్మానించారు. ములుగు జిల్లాలో తీవ్ర వర్షపాతాన్ని కూడా లెక్క చేయకుండా ప్రాణాలకు తెగించి వాజేడు మండలం పెనుగోలులో వైద్య శిబిరం నిర్వహించిన ములుగు జిల్లా డిఎంహెచ్ఓ అల్లెం అప్పయ్యను, వారి బృందంలోని ప్రభుత్వ డాక్టర్లను ఆల్ ఇండియా ఆదివాసి ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మంకిడి రవి ఆధ్వర్యంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సోమవారం సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ భారీ వర్షం కురుస్తుండగా 3 గుట్టలు, ప్రమాదకరమైన 3 వాగులను తాళ్ల సహాయంతో దాటి, సుమారు 18 కి.మీ దూరాన ఉన్న పెనుగోలు గ్రామానికి చేరుకుని వైద్య సేవలు అందించడం చాలా గొప్ప విషయమని సీతక్క కొనియాడారు.

## సైనిక పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్ గట్ల సురేందర్



ఖానాపూరం జులై 22,మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూరం మండలంలోని అశోక్ నగర్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల సైనిక పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు చేపట్టిన గట్ల సురేందర్, గ్రేడ్ -2 ప్రిన్సిపాల్ గా ఐఐటీ స్టడీ సెంటర్ రాజేంద్ర నగర్లో పనిచేస్తూ గ్రేడ్ -ఐ ప్రిన్సిపాల్ ప్రమోషన్ పై సైనిక పాఠశాల కు రావడం జరిగింది.గతంలో సిఓఈ వరంగల్, ఏటూరునాగారం, దామరవంచ, కొత్తగూడ, దమ్మపేట పాఠశాలలో పని చేసినారు.

## ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి



### ఇన్చార్జి ఎంఆర్వో వినతి అందించిన బిజేపి నాయకులు

నర్సంపేట జూలై 22 మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న దానికి నిరసనగా పట్టణ బిజేపి ఆధ్యక్షుడు శీలం రాంబాబు ఆధ్వర్యం లో పట్టణ ప్రధాన కార్యదర్శి కొంపల్లి రాజు గూడూరు సందీప్ , నాయకులు స్థానిక నర్సంపేట ఎమ్మార్వో కి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సంధర్భంగా వారు మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి ఎన్నికల సభలో బీసీ డిక్లరేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు పలు విషయాలపై హామీలు ఇచ్చారని కానీ వేటిని ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లుపెంచుతామన్నారని ,స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23% నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ సివిల్ కన్స్ట్రక్షన్స్ మెయింటెనెన్స్ కాంట్రాక్టర్లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్నారు గొల్ల కురుమలకు అధికారంలోకి వచ్చినాక 100 రోజులలో రెండవ దశ గొర్ల పంపిణీ సంబంధించి రెండు లక్షల రూపాయల లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామని హామీ ఇచ్చి మరిచి గొల్ల కురుమలను మోసం చేశారనీ,బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్ లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న నిధుల విషయం పైన ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయలేదని,అన్ని బీసీ కులాల సమగ్ర అభివృద్ధికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి బీసీ యువతకు చిరు వ్యాపారాలు నిర్వహించేందుకు అలాగే ఉన్నత విద్య కోసం వడ్డీ లేకుండా పూచికత్తు లేకుండా పది లక్షల రూపాయల రుణాలు ఇస్తామని హామీ ఇచ్చి మరిచిపోయారని విమర్శించారు.బీసీ కుటుంబాల యువతకు ర్యాంకుతో సంబంధం లేకుండా మొత్తం ఫీజు రియంబస్ మెంట్ 6 నెలల్లో గా ఇస్తామని ఇవ్వకుండా బీసీ యువతను ఉద్యోగ అర్హతకు లేకుండా చేస్తున్నారని,మృత్య సంఘాలకు చేప పిల్లల పంపిణీ చేయకుండా ,బిల్లు ఆహ్వానించి వందకోట్ల రూపాయల వరకు అవినీతికి తెరలేపినట్లుగా ఉందని అన్నారు.ముదిరాజ్ ,గంగపుత్ర, గౌడ్, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక, సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలన్నీ కూడా నెరవేర్చేందుకు ఎటువంటి చర్యలు గాని కనీసం క్యాబినెట్లో నిర్ణయాలు గాని తీసుకోలేదని దుయ్యబట్టారు.ప్రభుత్వం వెంటనే వీటన్నిటి పై వారం రోజుల్లో చర్యలు ప్రారంభించక పోతే లక్ష మంది బీసీలతో అన్ని కలెక్టరేట్లలో ధర్నాలు, నిరసనలు, దీక్షలు చేపడతామని బిజేపి శ్రేణులు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పంజాల రాము, ఓబిసి మోర్చా పట్టణ అధ్యక్షులు తౌటం నిశాంత్, యువమోర్చా నియోజకవర్గ ఇంచార్జ్ కొంకీస విగ్నేష్ గౌడ్, ఐటీ సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ కోమండ్ల సప్తగిరి ,బిజెపి సీనియర్ నాయకులు శీలం సత్యనారాయణ గౌడ్, బాల్నే జగన్, కూనమల్ల పృథ్వీరాజ్ , సంధ్యారాణి ,ప్రతీక్ష సింగ్, సామల ప్రవీణ్ కుమార్, చిలువేరు అన్వేష్, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజన్ సింగ్, మల్లాజి నరేందర్ ,కందికొండ శీను, ఠాగూర్ విజయ్ సింగ్, చేను నరేష్, కుమార్, శ్రీనివాస్, నాగేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తిని వదిలేయండి

### రౌడీ షీటర్స్ తో, పాత నేరస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించిన ఎస్ఐ కమలాకర్



గోవిందరావుపేట, జులై 22 (మేజర్ న్యూస్ సూర్య): రౌడీ షీటర్లు పాత నేరస్తులు నేర ప్రవృత్తిని వదిలివేసి ప్రశాంతమైన వ్యక్తితో సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని పసర ఎస్సై అచ్చ కమలాకర్ సూచించారు. సోమవారం పసర స్టేషన్ పరిధి లో రౌడీ షీట్ కలిగిన వ్యక్తులను, గతంలో నేరం చేసి మళ్ళీ తప్పు చేసే అవకాశం ఉన్న వ్యక్తులు అందరిని స్టేషన్ కు రప్పించి కౌన్సిలింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సై వారి పుర్తి వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం వారు ఎక్కడ ఉంటున్నారు, ఏమి చేస్తున్నారు అనే విషయాలను కూలంకషంగా తెలుసుకోవడం జరిగింది. నేర ప్రవృత్తి వదిలేసి సత్ప్రవర్తనతో మెలగాలని తెలియ చేసారు. రౌడీ షీట్ , సస్పెక్ట్ షీట్ కలిగిన వారి మీద పోలీస్ నిఘా ఎప్పటికి ఉంటుందని ఈ సందర్బంగా ఎస్సై తెలియచేసారు.

# చెరువులు,కుంటాల పై నిరంతరం నిఘా ఉంచాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

### ఎలాంటి పరిస్థితులైన యంత్రాంగం సిద్ధంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ జూలై 22 మేజర్ న్యూస్ సూర్య: భారీ వర్షాల కారణంగా జిల్లాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సోమవారం ఐడిఓసి కార్యాలయపు మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే కలిసి వర్షాల ప్రభావం వల్ల జిల్లాలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ చెరువులు, కుంటల పరిరక్షణకు ఇరిగేషన్ అధికారులు నిరంతరంల్ నిఘా ఉంచాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. నియోజకవర్గంలోగత సంవత్సరం జరిగిన పరిస్థితి పునరావృతం కాకుండా ఇరిగేషన్ అధికారులు పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు, కుంటలు పూర్తిగా నిండి జలకల సంతరించుకున్నాయని అన్నారు. చెరువు కట్టలకు గండ్లు ఏర్పడకుండా ఇరిగిషన్ అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. గండ్లు పడితే అడ్డు వేసేందుకు ఇసుక బస్తాలు సిద్ధంచేసుకొని అన్ని చెరువుల వద్ద ఏర్పాటు చేయాలని అన్నారు. చెరువులు పూర్తిగా నిండి మత్తళ్లు పోస్తున్నాయని పేర్కొన్నారు. గ్రామాలలో తెగిపోయిన రోడ్లు, కల్వర్టులకు యుద్ధ ప్రాతిపదికన మరమ్మత్తులు చేసి రవాణా సేవలు పునరుద్ధరణ చేయాలని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ఎలాంటి అవాంచనీయ





సంఘటనలు జరగకుండా చూడాలని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వర్షపాతం అధికంగా ఉన్నందున ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టామని తెలిపారు. ఎలాంటి సమస్యలైనా ఎదురుకోవడానికి జిల్లా యంత్రాంగం సంసిద్ధంగా ఉందని అన్ని మండలాలలో అధికారులు అత్యవసర సేవలను అందించడానికి అందుబాటులో ఉన్నారని అన్నారు.గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, ఉదృతంగా ప్రవహిస్తున్నాయని, కాళేశ్వరం వద్ద గోదావరి నది మొదటి ప్రమాద హెచ్చరిక దాటి ప్రవహిస్తుందని అన్నారు. మేడిగడ్డ, అన్నారం ప్రాజెక్టులలో అన్ని గేట్లు ఎత్తి నీటిని కిందకి వదులుతునట్లు తెలిపారు. గ్రామాలలో చెరువులు కుంటలు నిండి కొన్ని చోట్ల మత్తడి పోస్తున్నాయని చెరువుల వద్ద నిరంతర పటిష్ఠ నిఘా ఉంచాలని తెలిపారు. గ్రామాలలో వరద ఉధృతికి కొట్టుకుపోయిన రోడ్లు, కల్వర్టులు యుద్దప్రతిపదికన మరమ్మత్తులు చేపట్టాలని ఆర్‌బి, పంచాయతీ రాజ్, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. దెబ్బతిన్న ఇండ్లపై తహసీల్దార్లు, ఎంపిడివోలు, గ్రామ పంచాయతి కార్యదర్శులు నివేదికలు ఇవ్వాలని, అదే విధంగా పంట పొలాలపై వ్యవసాయ అధికారులు నివేదికలు అందచేయాలని ఆదేశించారు. వర్షానికి వంగిన, విరిగిపోయిన విద్యుత్ స్థంబాలను గుర్తించి వెంటనే మార్చే విధంగా చర్యలు చేపట్టాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసి పునరావాస కేంద్రాలకు తరలించేందుకు సిద్ధంగా చేయాలని అత్యవసర పరిస్థితిలో ప్రజలు కలక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం నంబర్లు 9030632608, 18004251123 కు కాల్ చేయాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో పోలీసు అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందనీ



అన్నారు.వరద ప్రభావిత ప్రాంతాలలో, లో లెవల్ వంతెనల వద్ద ప్రమాదం హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రమాదాలు జరగకుండా రాకపోకలు నిలిచిపోయిన ప్రాంతాలలో సిబ్బందిని నియమించి పటిష్ఠ పహారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి నిత్యం గస్తీ తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నామని అత్యవసర సమయాలలో 100 నంబర్లకు ఫోన్ చేస్తే తగు చర్యలు చేపడతామని తెలిపారు. అత్యవసర సమయాల్లో ఉపయోగ పడే వాటర్ బోట్, శిక్షణ పొందిన సిబ్బంది అందుబాటులో ఉంచమని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, ఇరిగేషన్ ఈ ఈ లు వెంకటేశ్వర్లు, తిరుపతి, యాదగిరి, బిట్లా తదితరులు పాల్గొన్నారు.



## ప్రజల ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### జిల్లా ఎస్పి శ్రీ కిరణ్ ఖరే



భూపాలపల్లి టౌన్ జులై 22 మేజర్ న్యూస్ సూర్య:ప్రజల ఫిర్యాదులను పెండింగ్ లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో వివిధ సమస్యలపై వచ్చిన 16 ఫిర్యాదులను ఫిర్యాదుదారుల నుంచి ఎస్పీ స్వీకరించారు. ప్రతి పిర్యాదుపై విచారణ జరిపి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చర్యలు చేపట్టాలని, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూడాలన్నారు.

## జంపన్నవాగు వరద ప్రవాహాన్ని పరిశీలించిన మంత్రి సీతక్క



### అత్యవసరమైన పని ఉంటేనే

### ఇళ్ల నుండి బయటికి రావాలి

తాడ్వాయి జూలై 22మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని నార్లాపూర్ చింతల్ క్రాస్ బ్రిడ్జి , మేడారం జంపన్నవాగు వరద ప్రవాహాన్ని కలెక్టర్ టీ ఎస్ దివాకర,ఎస్పీ డాక్టర్ శబరిష్ లతో కలిసి పరిశీలించిన రాష్ట్ర పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు మేడారం చుట్టుపక్కల గ్రామాలలో ప్రజలు ఇబ్బంది పడ్డారు అని ముందస్తుగా ముంపు ప్రాంతాలను గుర్తించి పునర్వాస కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఏ సమస్య వచ్చిన అధికార యంత్రాంగానికి చెప్పాలని సూచించారు.భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మాజీ సర్పంచ్ సునీల్ దొర,మాజీ సొసైటీ చైర్మన్ పాక సాంబయ్య,నాయకులు , కార్యకర్తలు, మహిళలు , తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి యువమోర్చా మండల అధ్యక్షుడిగా సురేష్ నాయక్

### బిజెపి బలోపేతానికి కృషి చేస్తా: సురేష్ నాయక్



నెల్లికుదురు,జులై,22,మేజర్ న్యూస్ (సూర్య) భారతీయ జనతా పార్టీ యువమోర్చ మండల అధ్యక్షుడిగాసురేష్ నాయక్ నియామకం. సోమవారం మండలంలో నిపెద్దతండ గ్రామానికి చెందినబాదావత్ సురేష్ నా యక్ ని మండల బిజెపి అధ్యక్షులుభాను ప్రసాద్ నియమించినట్లు తె లిపారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ నా మీద నమ్మ కంతోయువ మోర్చా మండల అధ్యక్షుడిగా బాధ్యతలు ఇచ్చినటువంటి బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగుగులోతుమదన్ లాల్ ,జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్ ,మండల అధ్యక్షుల భాను ప్రసాద్ లకు, నానియమ కానికి సహకరించినపార్టీ పెద్దలకు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు. పార్టీ యొక్క అభివృధికి.బిజెపి బలోపేతానికినిరంతరం కృషి చేస్తానని అన్నారు.

## కాంగ్రెస్ ఎన్నికల హామీలను విస్మరించింది



చిట్యాల, జూలై 22 మేజర్ న్యూస్: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందుకు వివిధ కులాలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందని ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షులు దొంగల రాజేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పలు డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని తహశీల్దార్ కాజా మొయియుద్దీన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయా పన చేస్తుందన్నారు. వివిధ కులాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిరుణ్ కుమార్, శ్యామ్, రాజుగౌడ్, మదాసి మొగిలి, మిట్ట కుమార్, వెన్నెల శంకర్, అనుప మహేష్, వల్లాల ప్రవీణ్, రాయిని శ్రీనివాస్, బుర్రి తిరుపతి తదితరులు పాల్గొన్నారు

### తిరుపతిలో శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో

## అఖండ హరినామ సంకీర్తన



పరకాల రూరల్ జూలై 22 మేజర్ న్యూస్: నడికుడ మండలం కౌకొండ గ్రామ శ్రీ శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానంలో అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమంలో పాల్గొని జరిణామాసంకీర్తనలు అంగరంగ వైభవంవా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భజనమండలి అధ్యక్షులు బెజ్జంకి శంకరమూర్తి, దౌల్తాబాజి చందర్ రావు ,మాడిశెట్టి రమేష్, లింగాల తిరుపతి, పాలడుగుల రవి,పాషికంటి సత్యనారాయణ, గుబిరె సుధాకర్,దౌల్తాబాజి సంతోష్, గురిజాల సాంబశివరావు, దౌల్తాబాజి సాంబయ్య, శ్రీరామోజు శంకర్, వున్నం చంద్రశేఖర్, ముక్కెర చిరంజీవి, ఇల్లందుల హరినాద్, ఆకారపు కుమారస్వామి, కిరణ్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.




# మిర్చి పంట రసాయన రహిత సాగుపై అవగాహన సదస్సు

పరకాల రూరల్ జూలై 22 మేజర్ న్యూస్: నడికుడ మండలం వరికోలు గ్రామంలోని రైతు వేదిక నందు పోతారా ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో మిర్చి పంట రసాయన రహిత సాగుపై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎస్ఎస్పి సంస్థ కేరళ ద్వారా హసన్పర్తి మిరప సాగు శిక్షకులు మాస్టర్ ట్రేనైర్ ఉపేందర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా వారు రైతులతో మాట్లాడుతూ ఐపీఎం పద్దతులు సేంద్రియ సాగు విధానం,పంట కోతల విధానం మరియు మార్కెటింగ్ పద్దతులపై అవగాహన కల్పించారు.. ఈ కార్యక్రమంలో పోతన ఎన్జీవో సీఈఓ . వెంకట్ రెడ్డి ,నడికూడ ఎఫ్పివో డైరెక్టర్ నారగని రమేష్ ,పోతన ఎన్జీవో ఎఫ్పివో కోఆర్డినేటర్ బియ్యాల ప్రశాంత్ మరియు వరికోలు వ్యవసాయ విస్తరణ అధికారి కల్యాణి మరియు రైతులు పాల్గొన్నారు.

# జఫర్గడ్ ఎస్ఐ సస్పెండ్



జఫర్ గడ్, జులై 22 మేజర్ న్యూస్ (సూర్య) : జఫర్ గడ్ ఎస్. ఐ ఎస్. రవి సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కొద్ది సేపటి క్రితం ఉత్తర్వులు జారీ చేశారు. గత సంవత్సరం జఫర్ గడ్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో అలసత్వంతో వ్యవహరిస్తూ, కేసు విచారణ పోలీస్ ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టిస్తూ, బాధితులకు న్యాయం చేయకుండా నిందితులకు సహకరిస్తూ, తప్పడు పత్రాలను సృష్టిస్తున్నట్లుగా ఫిర్యాదు రావడంతో పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు విచారణ జరిపిన అధికారులు ఎస్.ఐ అవకతవకలకు పాల్పడినట్లుగా నిర్ధారణ కావడంతో జఫర్ గడ్ ఎస్. ఐ ఎస్. రవిని సస్పెండ్ చేస్తూ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.

## మార్షల్ ఆరట్స్‌లో నెక్కొండ విద్యార్థుల ప్రతిభ



నెక్కొండ జూలై 22 మేజర్ న్యూస్ (సూర్య):హైదరాబాదులో జరిగిన ఫస్ట్ ఇంటర్నేషనల్ మార్షల్ ఆరట్స్ చాంపియన్షిప్ 2024 లో నెక్కొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రతిభ చాటారు. నెక్కొండ ఉన్నత పాఠశా లలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కాయితోజు సోనాలిక , 8వ తరగతి చదువుతున్న బల్ల ఐశ్వర్య అండర్ 13 ఇయర్స్ కేటగిరీ లో ఎల్లో బెల్ట్ లో గోల్ మెడల్ సాధించిన విద్యార్థినులను ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ఇక్బాల్ ఖాన్ తో పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

# నగదు రహిత హెల్త్ కార్డులను మంజూరు చేయాలి



చిట్యాల జులై 22 మేజర్ న్యూస్: ఉపాధ్యాయులందరికీ నగదు రహిత కార్డులను మంజూరు చేయాలని పి ఆర్ టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. పి ఆర్ టి యు సభ్యత్వ నమోదు పక్షోత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని పలు పాఠశాలలో మండల శాఖ ప్రధాన కార్యదర్శి బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును ప్రారంభించారు. ఈ సందర్భంగా కిరణ్ కుమార్ మాట్లాడుతూ 50 శాతం ఫిట్మెంట్ ఉపాధ్యాయ, ఉద్యోగులందరికీ పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 2003 డీఎస్సీ వారికి తక్షణమే సిపిఎస్ రద్దుపరిచి పాత పెన్షన్ ను వర్తింపజేయాలని 2004 తర్వాత నియాకమైన ప్రతి ఉద్యోగికి పాత పెన్షన్ ను వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నుండి ఇప్పటివరకు ఐదు డిఏలు పెండింగ్ లో ఉన్నందున తక్షణమే ఉపాధ్యాయుల కు రావలసిన ఐదు పెండింగ్ డిఎల్ ను తక్షణమే మంజూరు చేసి ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం గతంలో హెల్త్ కార్డులు మంజూరు చేస్తానని నిర్లక్ష్యం చేసిన పిదప కొత్త ప్రభుత్వం డిఏ మంజూరు చేయాలని అన్నారు.

ఉద్యోగుల ఉపాధ్యా యులు ఎదురుచూస్తున్న ఏకీకృత సర్వీస్ రూల్స్ ను సాధించేలా న్యాయశాఖ నిపుణులతో చర్చలు జరిపి ఏకీకృత సర్వీస్ రూల్స్ ను రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రాంనారాయణ, గోవింద సత్యనారాయణ, కుచనపల్లి శ్రీనివాస్, నాయకులు సుదం సాంబమూర్తి, కానుగుల రఘుపతి, లింగమూర్తి శ్రీనివాస్, జి కృష్ణ, రహీమ్ పాషా, వాసంతి తది తరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి



కేసముద్రం ,జూలై 22, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం స్టేషన్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధి లో ఉప్పరపల్లి రోడ్ లో పీహెచ్ సి సబ్ సెంటర్ వెళ్లే దారిలో 12 నిరుపేద కుటుంబాలు నివసిస్తున్నాయని,రోడ్డు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని,సీసీ రోడ్డు మంజూరు చేయాలని కోరుతూ మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన ఈ సీసీ రోడ్డుపై నిత్యం రాకపోకలు జరపడం వల్ల రోడ్డు పూర్తిగా పాడైపోయిందని, ఎత్తు తక్కువ ఉండడం వల్ల మెయిన్ రోడ్ మీద పడ్డ వర్షపు నీరు మొత్తం ఈ దారి గుండా ప్రవహిస్తోందని, దీంతో మురుగు నీరు ఎక్కువై దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని అందువల్ల సీసీ రోడ్డు ఎత్తు సైతం పెంచాలని ఎమ్మెల్యేకు అందజేసిన వినతిపత్రంలో కోరారు. పెంచాలని కోరారు.

చిన్న రోడ్డు కావడం వల్ల ఖర్చు సైతం తక్కువగానే అవుతుందని వెంటనే సంబంధిత అధికారులను ఆదేశించాలని సంబంధిత ప్రాంత నివాసితులు ఎమ్మెల్యేని కోరగా స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మురళి నాయక్ కు వినతిపత్రం అందచేసిన వారిలో బాణోత్ రంగమ్మ, బాణోత్ దేవ్ సింగ్,బాణోత్ శశీల, బాణోత్ భిక్షపతి, పి.రంగమ్మ, పి.సంజయ్ కుమార్,పి.సుజాత, ఎస్కే సాధిక్, ఎస్కే షబనా,ఎస్కే సలీమ్ బాబా,ఎస్కే సఫీయా ఉన్నారు .



## లైన్మేన్ కుటుంబానికి ఆర్థిక సహాయం

కాశిబుగ్గ జూలై 22 మేజర్ న్యూస్ (సూర్య): ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ పరిధిలోని పైడిపల్లి గ్రామానికి చెందిన లైన్ మాన్ (వాటర్ మెన్) జన్ను పటేల్ (40) కుటుంబానికి తోటి సిబ్బంది అండగా నిలిచారు. పైడిపల్లిలోని జన్ను పటేల్ కుటుంబాన్ని సోమవారం పరామర్శించిన మున్సిపల్ అధికారులు,సిబ్బంది అనంతరం కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మున్సిపల్ డిఈ సారంగం మాట్లాడుతూ జన్ను పటేల్ మృతి బాధాకరమని ఆయన కుటుంబానికి తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కృష్ణమూర్తి వర్క్ ఇనిస్పెక్టర్లు శ్రావణ్,ప్రవీణ్,అర్జున్ సిబ్బంది కట్టయ్య,సాంబయ్య,రవి, అశోక్,బిక్షపతి,జకారియా, యాదగిరి,రాజు,నరేష్,పల్లవి, మురళి,సుధాకర్ ,తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

**అదుపులోకి 4 నిందితులు మరో 6 గురు పరారీ**



గోవిందరావుపేట, జులై 22 (మేజర్ న్యూస్ సూర్య) : పసర ఎస్సై అచ్చ కమలాకర్ పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడి నిర్వహించారు. సోమవారం పసర ఎస్సై తన సిబ్బందితో కలిసి నమ్మదగిన సమాచారం మేరకు నేతాజీ నగర్ లో పేకాట స్థావరాలపై ఆకస్మిక దాడి చేయడం జరిగింది. ఈ దాడిలో 4 గురు నిందితులను ని అదుపులోకి తీసుకోగా మరికొంత మంది పరారీలో ఉన్నారు. ఈ దాడిలో 12600 రూపాయలు నగదు, 2 బైకులు, 4 ఫోన్లు స్వాధీనం చేసుకోవడంతో పాటు నేతాజీ నగర్ గ్రామానికి చెందిన రూప్ సింగ్, వంక సురేష్, కొప్పుల సాయితేజ, పసర గ్రామానికి చెందిన గార్ల శ్రీనివాస్ లను అదుపులోకి తీసుకున్నారు. కాగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఈ సందర్భంగా ఎస్ఐ వివరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

**- కామారెడ్డి ఎన్నికల సభలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీపై కాలయాపన చేస్తున్న ప్రభుత్వం**

**- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్**




కమలాపూర్ జూలై 22 మేజర్ న్యూస్ : శాసనసభ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించింది. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు బిసి డిక్లరేషన్ పై ప్రభుత్వం దృష్టి సారించలేదని హనుమకొండ జిల్లా భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల అరవింద్ అన్నారు. రాష్ట్ర ఓబీసీ మోర్చా పిలుపుమేరకు బీసీ డిక్లరేషన్ పై ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ కమలాపూర్ డిప్యూటీ ఎమ్మార్వో కి మండల ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కనుకుంట్ల అరవింద్ మాట్లాడుతూ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల లోపే కులగణన చేసి బీసీ కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్లు పెంచుతామని హామీ ఇచ్చి కాలయాపన చేస్తున్నారే తప్ప కులగణన ఊసే ఎత్తడం లేదన్నారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుండి 42 శాతానికి పెంచుతామని హామీ ఇచ్చారని దాంతో పాటుగా సివిల్ కన్స్ట్రక్షన్, మెయింటెనెన్స్ కాంట్రాక్ట్ లలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తామన్నారనీ గుర్తు చేశారు. గొల్ల కురుమలకు వంద రోజుల్లోనే రెండవ దశ గొర్రెల పంపిణీకి 2 లక్షల రూపాయలు లబ్ధిదారుని అకౌంట్లో వేస్తామన్న హామీ మరిచి గొల్ల కురుమలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. బీసీ సబ్ ప్లాన్ కు తగిన నిధులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్లోనే చట్టబద్ధమైన హోదాతో జ్యోతిరావు పూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి ఏడాదికి 20 వేల కోట్ల రూపాయల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్లు కేటాయిస్తామనీ చెప్పి ఇప్పటివరకు దానిపై ప్రభుత్వం ఎటువంటి ప్రణాళిక చేపట్టలేదు అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని నెరవేర్చాలని లేనిపక్షంలో లక్ష మంది బీసీలతో కలెక్టరేట్ల ముందు పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా భారతీయ జనతా పార్టీ అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు, నాయకులు మార్క అశోక్, మౌటం శ్రీనివాస్, మౌటం సుభాష్, పాక కుమారస్వామి, బైరి రాజేష్, వంగపల్లి మాజీ ఉపసర్పంచ్ రఘుపతి, వడిగే రాకేష్, రాణా ప్రతాప్, కిన్నెర రమేష్, మౌటం రాజు, సందీప్, సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.